
కథ

# అమ్మ మీద ఆన

- రావికామేశ్వరి



ఇంకా వెలుగురాలేదు. మంచు విడలేదు. కోనేటి నీళ్ళలో కాలు పెట్టగానే జివ్వు మని చలి. మునుపటి ఓపికెలా వుంటుంది? డెబ్బయ్ దగ్గర పడుతోంది. నాలుగు కలువలు ఏఱి ఎలాగో గట్టెక్కాను. ఎదురుగా వొంగి వారిగిన వృద్ధ వితంతువులా దేవళం. నా పసితనంలో మా తాత చెప్పేవాడు. దాని వైభ వం, తన ముత్తాత తనకి ఏవని చెప్పేవాడో, అదంతా కళ్ళింతవి చేసుకుని వినేవాణ్ణి ఆ కధలు. నా మనవడి కిప్పుడేం చెప్పను? చెప్పినా వాడు నమ్ముతాడా? వాడి కసలు 'దేవుడు' కావాలా అని? దుఃఖంతో పెదవులొణికాయి. కిర్రుమంటున్న తలుపులు తీసి లోపలికి అడుగు పెట్టాను. రాత్రి నేను పెట్టిన నూనె దీపం కొడి గట్టుతోంది. ఇంకొంచెం నూనెపోసాను. వెలుగులో దేవర... "శ్రీమత్స యోనిధినికే తనచక్రపాణే... లక్ష్మీ నృసింహ మమదేహి కరావలంబం..." నిత్యార్చన ప్రారంభించాను.

❖ ❖ ❖

బాగా వెలుతురు వచ్చింది. తుప్పల్లోంచి, పొదల్లోంచి బైట కొచ్చాను. ఒకప్పుడు వామాచారపరాయణులు, తాంత్రిక సాధనలు చేసేవాళ్ళు ఇలా శ్మశానాల్లోను, గుబుర్ల లోనూ బ్రతికేవారట. ఇప్పుడు ఆలయాలకీగతి పట్టింది. ఊరు ఇంకా నిద్ర లేవలేదు. "నీ గుమ్మమీద కాలు జారిపడ్డా..." ఉద్ధరిణి, పూల సజ్జ పట్టుకున్న

చేతులతో చెవులు మూసుకున్నాను. ఓ వేద పఠనం లేదు, ఓ సుప్రభాతం లేదు తెల్లారిందో లేదో కాఫీ హోటళ్ళల్లోంచి ఆ సినిమాపాటలు. ఊరు గట్టిగా పది గజాలు లేదు. మూడు సినిమాహాళ్ళు. ఊళ్ళో మంచి ఉద్యాన వనంలేదు.

'దండాలు... పంతులుగోరూ!'' గునపం, పార క్రిందపెట్టి చేతులు జోడించాడు నారాయణ.

"నమస్కారం... పొలానికా నారాయణా!'' అన్నాను అతడి భుజం మీద చెయ్యివేసి...

"అవునయ్యా! ఒంట్లో కులాసానా...''కుశలమ డిగాడు.

"ఏదో బండిలాగుతోంది...'' అంటూ చూస్తే, జట్కా వస్తూ కనబడింది దూరంగా... మొదటి బస్సు రావడా నికింకా కొంత తడవాగాలి. ఇంతలో పట్నం నుండి జట్కాలో వచ్చేదెవరబ్బా అని చూసాం.

జట్కా ఆగింది. మధ్య వయస్కుడొకతను ముందు దిగి, చెయ్యందించాడు. ఆమె కురువృద్ధ. అయినా చాలా సునాయాసంగా అతడి సహాయంకూడా అవసరం లేకుండా క్రిందకు దిగింది.

ట్రంకు పెట్టొకటి దింపి, డబ్బిచ్చాడతడు జట్కావాడికి. ఆమె నౌకరనుకుంటా అతడు! ఎవరిదైనా విలాసం కావాలేమో చెబుదామని దగ్గరకెళ్ళాను.

"బావున్నావా దయానిధీ!''

ఉలిక్కిపడ్డాను. కంగారు పడ్డాను. గుర్తుపట్టాను. ఆమె కాళ్ళ మీదపడ్డాను, "నేను నమ్మలేనమ్మా! నిజంగా నువ్వొచ్చావా?'' అంటూ... "లేలే! ఏవిటయ్యా ఇది చిన్న పిల్లాళ్ళా?''

లేచి కళ్ళు తుడుచుకున్నాను. కన్నీళ్ళు కావవి. డబ్బైయేళ్ళ జ్ఞాపకాలు. నాకునోరు పెగల్లేదు. ఆమెను చూస్తూ ఉండిపోయాను.

❖ ❖ ❖

"మీరెళ్ళి పోయారమ్మా ఊళ్ళోంచి లక్ష్మీ వెళ్ళిపోయింది. ఇరవయ్యెకరాలు దేవాలయానికి, అన్న దాన సత్రానికి రాసిచ్చారు. మీ తండ్రిగారు. ఆయన గతించడం, సంస్థానాల విలీనం, కబ్జాలో మీ భూములు పోవడంతో మీ వంశంతో ఈ ఊరికి సంబంధం తెగి పోయింది.

తరాలు మారి పోయాయమ్మా ఇప్పుడంతా బలవంతులదే రాజ్యం. దేవుడు చచ్చిపోయాడమ్మా! రోజూ వెళ్ళి తలదగ్గర దీపం పెట్టి వొస్తున్నాను ఆయనకి. నా ప్రేమచావక...'' ఇంక ఏడుపు ఆగింది కాదు నాకు.

"ఊరుకో దయానిధీ! కాలాన్ని మనం ఆపగలమా చెప్పు? ఇంతకీ ఇప్పుడు స్వామి వారి ఆలయం పాడు బడిపోయిందా?''

"నావల్లగాదమ్మా చెప్పడం... గుడితోటే ఊరూ చెడిపోయింది. పెద్దలు స్వాహా చేసేశారు దేవాలయం భూములు... తీర్థ ప్రసాదాలక్కూడా కాణి లేకుండా పోయింది.

నేను కోర్టు కెళ్ళబోతే నన్ను కొట్టారమ్మా, కాలు, చెయ్యి విరిగి నాలుగేళ్ళు మంచం పట్టాను. గుడినిండా పిచ్చిమొక్కలు మొలిచిపోయాయి. రథాన్ని చెదలు తినేసాయి. ధ్వజస్తంభం తవ్వేసి, నిధి ఎత్తుకెళ్ళి పోయారు.



### దైతా పద్మావతి

తాడేపల్లిగూడెం మునిసిపల్ ఛైర్ పర్సన్‌గా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వారి సేవలోనే సద్వి నియోగపరచుకుంటానని చెప్పున్న దైతా పద్మావతి యమ్.కామ్.,, పట్టభద్రురాలు. తాడేపల్లిగూడెం మున్సిపాలిటిని జిల్లాలోనే ఉత్తమ మున్సిపాలిటిగా తీర్చిదిద్దాలనేది తన లక్ష్యమంటున్న ఈమె, ఉదయం ఆరుగంటల నుంచి రాత్రి పదకొండు గంటల వరకు ప్రజలకు అందుబాటులో వుంటూ, వారి సమస్యలను తెలుసుకొంటున్నారు. విద్యా రంగంలో విశేష కృషి చేసిన పద్మావతి తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు బాధితులకు తన వంతు సాయాన్ని అందజేసారు.

విద్యార్థిని దశ నుంచే సేవారంగంపై ప్రత్యేక ఆసక్తి వున్నా లలిత కళల పట్ల తనకి వున్న అనురక్తిని కూచిపూడి, భరతనాట్యాలను నేర్చుకోవడం ద్వారా వెల్లడించారీమె. తమ మునిసిపాలిటీలో 'ఇంటింటా లెట్రిన్ పథకాన్ని'సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయగలనని చెప్తున్నా ఈమె, తన అభివృద్ధికి భర్త కోటేశ్వరరావు అందిస్తున్న సహాయ సహకారాలేనని చెప్తున్నారు.

- కె. వాణీప్రభాకరి.

మొండిగూడు, బోసిదేవుడు మిగిలారమ్మా.. కాలానికి, కర్మానికి...''

"కాలమూ, కర్మమూ మనిషికయ్యా! దేవుడికి కాదు. దేవుడంటే ఒక భావన! గుడికి కాదు. మన విశ్వాసం సన్నగిల్లిపోతే.. గుడి పాడుబడిపోతుంది. నిజంగా చెప్పనా దయానిధీ! మన ధర్మం మీద ఇంత కాటెందుకు పడిందో...''

"చెప్పమ్మా...'' ఆతృతగా చూసాను. నారాయణ కూడా మా మాటలు ఆసక్తిగా వింటున్నాడు. ఆమె వెళ్ళిపోయేనాటికి వాడు ఏడేళ్ళ కుర్రాడు.

"తొబ్బైయేళ్ళక్రితం ఈ నారాయణ ఆగుడిలోకొళ్తే మీ నాన్న ఒప్పుకునే వాడా చెప్పు? ఇవాళ ఇలా నీ నట్టింట్లో చెప్పులు కుట్టుకునేవాడి కొడుకు కూర్చోవ డాన్ని నువ్వు సహించగలవా చెప్పు గుడి సరిగ్గావుంటే...?''

తప్పించుకోలేని, ఊహించలేని చోట తగిలింది ఆ దెబ్బనాకు. అసలా కోణంలో ఆలోచనే రాలేదు నాకు. నారాయణ ఇబ్బందిగా కదిలాడు. ఆమె కొనసాగిం చింది.

"నీవాళ్ళూ, నావాళ్ళూ భ్రష్టుపట్టిపోయారు. అంతటి దైవ భక్తాగ్రేసరులు, అగ్ని హోత్రుల వంశం వాళ్ళకి మెతుకుల్లేవీ రోజు... మన విశ్వాసం వీగిపోయింది. మన దేవళం కూలిపోయింది. కానీ నారాయణ నమ్మకం పోయిందా దయానిధీ! అతడి దేవళం గట్టిది. అది అతని గుండె. నిజంగా మనకిది తగిన శాస్తికాదూ?''

జవాబివ్వడానికి నా దగ్గర మాటలేదు. ఆమె లేచి అంది, పాలగ్లాసు పక్కన పెట్టి,

"పద! దేవాలయానికి వెళ్దాం, నారాయణా! పొలం పని ముగించుకుని మధ్యాహ్నం అటుకేసిరా! మనగుడి మనంబాగుచేసుకుందాం.''

"సెత్తం!''

❖ ❖ ❖

"అమ్మా! మీరలిసిపోయారు కాసేపు నీడని కూర్చోండి.'' ఆమె వినలేదు. ముడతలుపడిన వేళ్ళతో పిచ్చి మొక్కలు పీకుతూనే వుంది. అలికిడి అయిందని చూసాను. ఆశ్చర్యం! ప్రెసిడెంటు సూరిబాబు, గణపతి ఇంకా చాలామంది వొస్తూ కనబడ్డారు.

"అమ్మగారూ... ఎప్పుడొచ్చారు?''

"నేను... నేను పరాంకుశం నాయుడుగారి అబ్బాయి నమ్మగారు! నాన్నగారు మీ గురించి చెబుతూండేవారు. మీరు వొచ్చారని తెలిసింది... ఈ పనులు మీరు చెయ్యడమేమిటి? నేను పురమాయిస్తాను మనుష్యు లకి,,, రండి ఇంటికి వెళ్దాం'' అన్నాడు సూరిబాబు, ఊరి ప్రెసిడెంటు హోదాలో.

ఆమె చిన్నగా నవ్వి అంది.

"నేను చేసుకుంటే నాకు తృప్తి. ఆలయాన్ని పాడు పెట్టకూడదు కదా! మనుష్యుల్ని పంపించు సహాయంచేస్తారు. నేను దయానిధి ఇంట్లో ఉంటాలే. ఇక్కడైతే రాత్రిళ్ళు పిల్లలకి చదువు చెప్పడానికి బావుంటుంది!''

ఆమెకి ఎండ తగలకుండా స్వయంగా అతడు గొడుగు ఎత్తి పట్టుకున్నాడు. నాకు ఆశ్చర్యం వేసింది, సూరిబాబేనా అని. తన తండ్రి స్వాహా చేసిన దేవాలయం భూములు అతణ్ణి ఇబ్బందికి గురి చేస్తున్నాయి, యజమానురాలు అనుకోకుండా రావడంతో.

ఆమె అతడి క్షేమసమాచారాలడిగి తెలుసుకుంది. తన కొడుకు ఢిల్లీలో పెద్ద ఆఫీసరనీ, తీర్థయాత్రలు చేస్తూ, తన స్వస్థానాన్ని చూడ్డామనిపించి వచ్చానని అంది ఆవిడ. ఒక గంటన్నర వుండి వెళ్ళాడు సూరిబాబు. నారాయణ ఓ పది మందిని తీసుకుని వచ్చాడు సాయంకాల మవుతూ ఉండగా...

❖ ❖ ❖

మంటలు ఉవ్వెత్తున లేచాయి. చీకట్లు పారి పోయాయి. పిల్లా, జెల్లా, పెద్దా అందరూచేరారు. మంటల వెలుగులో కొత్త సున్నపు గోడలు తెల్లగా

మెరుస్తున్నాయి. ఎవరో గంటలు కొడుతున్నారు. భోగి పూట మొదలవుతోంది. ఆలయ ప్రవేశానికై ఊరంతా ఎదురుచూస్తోంది.

తూర్పు నవ్వింది. వేద ఘోషమధ్య, పచ్చని తోరణాల మధ్య గుంపు గుళ్ళోకి నడిచింది.

నాకు ఇక జీవితం చాలనిపించింది. గర్భగుళ్ళోకి వెళ్లాం. తన కొంగులోంచి తన పుట్టింటి వారు పెట్టిన బంగారం తీసింది అమ్మ. అమ్మవారికి అలంకరించింది. సూరిబాబు వైపు చూసి నవ్వింది. అతడు ఇబ్బందిగా కదిలాడు.

'ఇప్పుడేవస్తా'నంటూ వెళ్లాడు. పావుగంటలో వచ్చాడు. స్వామి వారికి అలంకరించాడు ఆభరణాలు. ఊరంతా అవాక్కయ్యింది.

ముందు నాకు మతి పోయింది. అందరూ ఆనందంగా దణ్ణం పెట్టుకుని వెళ్లారు.

గణపతి విందు ఏర్పాటు చేసాడు. తర్వాత జరిగిన సభలో ఆ అమ్మ మాట్లాడింది అమృతపు జల్లులా నన్ను మాట్లాడమంటే వొద్దన్నాను.

నారాయణని, నన్ను, ఇంకా కష్టపడిన వాళ్ళందరినీ అమ్మ అభినందించింది. సూరిబాబు అందరికీ కొత్త బట్టలు పెట్టాడు. అమ్మ అతణ్ణి మెచ్చుకుంది. సంకురాత్రి సంబరంగా గడిచింది.

❖ ❖ ❖

పంచాయితీ ఎన్నికలు దగ్గరపడ్డాయి. అమ్మ దగ్గరకెళ్ళి నామనసులో మాట చెప్పాను, నారాయణని నిలబెడదామనుకుంటున్నానని.

అమ్మనవ్వి, "నీయిష్టం. పంచాయితీ ప్రెసిడెంటుగా ఎవరు నిలబడినా ఒకటే, ప్రజలంతా ఐక్యంగా ఉన్నంత కాలం" అంది.

"అవుననుకోండి, అయినా ఒక్కసారి నారాయణ లాంటి వాడయితే ఊరికి చాలా..." అర్ధోక్తిలో ఆపుజేస్తూ అన్నాను.

"సరే మీ ఇష్టం" అంది ఆమె.

నేను, నారాయణ, ఇంకొక ముప్ఫైమందీ వెళ్ళాం నామినేషన్ వేయడానికి. సూరిబాబే స్వయంగా ఎదురొచ్చాడు దారిలో. పలకరింపుగా అడిగాడు.

"ఎక్కడికి వెళ్తున్నారు?" చెప్పాను. మరుక్షణం అతడి ప్రతిచర్య నేను ఊహించింది కాదు.

"పగిలిపోద్దిరా మాలవెధవా...? నీకు ఊరి ప్రెసిడెంటు గిరీ కావాల్సొచ్చిందిరా..." అన్నాడు.

నారాయణ మాట్లాడ లేదుగానీ, చుట్టూ వున్న వాళ్ళు రెచ్చిపోయారు. సూరిబాబు మనుషులు కూడా కలబడటంతో యుద్ధం మొదలైపోయింది. నా మాట ఎవరూ వినడం లేదు.

ఇంతలో ఒక కఱ్ఱ నా భుజం మీద తగిలి క్రిందకు పడిపోయాను.

"బాబు..." నారాయణ వొంగి నన్ను పట్టుకోవడం తెలుస్తోంది.

స్పృహ వచ్చేసరికి ఇంట్లో ఉన్నాను. నా కోడలూ, మనవడూ అమ్మా నారాయణా అందరూ చుట్టూ ఉన్నారు..

"ఎలా వుంది దయానిధీ?" అమ్మ అడిగింది.



**డా॥ కోమలి త్రిపురసుందరి**

కోమలి త్రిపురసుందరి స్త్రీలవ్యాధి వైద్యరంగంలో నిష్ణాతులు. రాజమండ్రి నివాసి అయిన ఈమె పేదరికంలో మగ్గుతున్నవారికి, గిరిజనులకు వైద్యసేవలు ఉచితంగా అందచేస్తున్నారు. కేవలం వైద్యవృత్తిలోనే కాక, జర్నలిజంలో కూడా సుందరి పట్టభద్రులు. అబార్షన్ కేసులు నూటికి 70వరకు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా చదువుకోనివారు, ప్రేమలో ఒక అడుగుముందుకేసిన టీనేజ వారే ఈ కోవలోకి వస్తున్నారని అన్నారు. డిప్లొమా కంప్యూటర్ (డి.సి.పి) బి.హెచ్.యమ్.ఎస్ అదనపు విద్యార్హతలు కలిగిన ఈమె వృద్ధుల శరణాలయం ఏర్పాటు చేసారు. నిరంతరం వైద్యసేవలు అందించాలని యోచనతో వున్నారు. 1996 చివరినాటికి ఈ శరణాలయం ఏర్పాటుచేస్తామని చెప్పారు.

-డి. సత్యమూర్తి

నెమ్మదిగా లేచి కూర్చున్నాను ఫరవాలేదంటూ. ఇంకా చాలా మందికి తగిలాయట దెబ్బలు.

"ఇదమ్మా వరస... వాళ్ళ వ్యవహారాల్లోకి వెళ్ళనంత వరకే మంచితనం... అక్కడ మటుకూ మనుషులు కారు." అన్నాను.

అమ్మ సాలోచనగా తల పంకించింది.

❖ ❖ ❖

నామినేషన్లయ్యాయి. ఎన్నికల తేదీ దగ్గర పడింది. ఊరందరూ రెండు వర్గాలుగా ఉన్నారు.

నారాయణ మంచితనం అందరికీ తెలుసు. రాత్రి పదయ్యింది. అమ్మ భగవద్గీత చదువుతోంటే అందరం వింటున్నాం.

"నారాయణ్ణి సంపేసార్రోయ్!... నారాయణ్ణి నరికేసారు కాలవగట్టుమీద..." అరుచుకుంటూ పరుగులు తీస్తున్నారు కొంతమంది.

ఉలిక్కిపడి లేచామందరమూ. పరుగున వెళ్ళాం. ఆ దృశ్యం చూడలేకపోయాం.

సూరిబాబే చంపించాడని అందరికీ తెలిసిందే. పోలీసు కేసుకి భయపడి ఎవరూ పట్నం వెళ్ళి రిపోర్టివ్వలేదు.

రాత్రే దహనం జరిగిపోయింది. ఇళ్ళకొచ్చి స్నానాలు చేసి కూర్చున్నాం.

రెండు దాటుతోంటే కునుకు పట్టింది.

మొట్ట మొదట రచ్చబండ దగ్గరకెళ్ళి చూసినది ఎవరోగానీ క్షణాల్లో ఆపిడుగులాంటి వార్తదావానలంలా పాకిపోయింది.

అమ్మ శవమై వ్రేలాడుతోంది చెట్టుకి. ఆమె గుప్పెటలో ఒక ఉత్తరం వుంది. అమ్మను దింపాక తీసి చదివాం.

"అందరికీ-

నేను నిరాశతో వెళ్ళిపోవడం లేదు. బోలెడంత ఆశతో వెళ్ళిపోతున్నాను. మీకు మామూలుగా సత్యం బోధపడదు కాబట్టి, ఇంత గట్టిగా చెప్పవలసి వస్తోంది. ఎప్పుడూ ఉంటూనే ఉన్నాయి మూఢనమ్మకాలు.

పూర్వం దేవాలయ ప్రవేశం కొందరికి లేకపోతే, ఇప్పుడు రాజకీయ ప్రవేశంలేదు.

ఎవరికి వారు తమ అహంకారం వొదులు కోరు. నన్ను నేను మీ కోసం వొదులుకుంటున్నాను.

నేనుగా చచ్చిపోయి, మీ అందరిలో జీవించడానికే నేను వెళ్ళిపోతున్నాను. నాకు సూరిబాబు, నారాయణా ఒకటే.

మనకి వ్యతిరేకంగా మాట్లాడేవారంటే మనకి కోపం వుండవచ్చు. అయితే వాళ్ళని చంపేద్దామన్నంత పశుత్వం ఉండ కూడదు.

అది తెలుసుకుంటే ఇక ఏప్రెసిడెంట్లూ మనని పాలించనక్కరలేదు.

మనని మనం పాలించుకుంటే అదే సరియైన ప్రభుత్వం. ఆ విషయం తెలిపేదే దేవళం. ఇక ఇటువంటి పనులు చేసారంటే ఈ అమ్మ మీద ఆన..."

మీ

అమ్మ

ముందర ఏడ్చినవాడు సూరిబాబు. దహనందగ్గర అతణ్ణి పట్టుకోవడం కష్టమైపోయింది. తనేవిరమించు కున్నాడు పోటీనుండి.

❖ ❖ ❖

చిన్న పిల్లాడు పరుగెడ్తున్నాడు. వెనకాల వాడితల్లి. "ఆగరా వెధవా!" అంటూ పట్టుకుంది రచ్చబండ దగ్గర.

"నిజంగా చెప్పరా... నువ్వు తీసావాలేదా?"

"లేదమ్మా! నిజ్జంగా..."

"అమ్మ మీద ఆన అబద్ధం చెప్పావో" అందావిడ రచ్చబండ దగ్గర అమ్మ విగ్రహం చూపిస్తూ " అమ్మో! నేనే తీసా" అన్నాడువాడు తలొంచుకుంటూ. ❒